క్లుప్తంగా

మావుళ్లమ్మ ఉత్సవాల్లో అలరించిన నృత్యాలు



నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులు

నరసాపురం: భీమవరం మావుళ్లమ్మ అమ్మవారి ఉత్సవాల్లో నరసాపురం శ్రీ ఆదిప రాశక్తి నృత్యనికేతనం విద్యార్థుల చేసిన కూచి పూడి నృత్యాలు అలరించాయి. నాట్యాచారిణి వలవల అనంతలక్ష్మీదేవి శిష్యులు 20 మంది సోమవారం రాత్రి అమ్మవారి ఉత్సవాల్లో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. అన్నమయ్య సంకీర్తలనుతో పాటుగా, అమ్మవారి జాతర పాటలకు చిన్నారులు రత్నచిన్మయి, ప్రణవి, సుచిత్ర, అనూహ్య, హాసిని, శరణ్య, లోహిత, సుస్మిత తదితరులు ఇచ్చన ప్రదర్శనలు ఆహూతలును అలరించాయి.

విమలారెడ్డిని కలిసిన జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి



కవిటంలో వైఎస్.విమలారెడ్డితో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు

పోడూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి సోదరి వైఎస్ విమలారెడ్డిని మంగళవారం స్థానిక జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన విమలారెడ్డి కవిటం గ్రామంలో వైఎస్సార్ కుటుంబానికి సన్నిహితులైన టీఎస్ఆర్ ప్రసాదరెడ్డి నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పెద్దిరాజు విమలారెడ్డిని కలిశారు. ప్రజాప్రతినిధిగా, రాజకీయ నాయకుడిగా నిత్యం ప్రజాసేవలో ఉంటూ దాతృత్వంతో పేదలకు అండగా ఉంటున్న పెద్దిరాజు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తూ విమలారెడ్డి ప్రత్యేక ప్రార్థన చేశారు.

నేడు ముదునూరి పర్యటన ఇలా

నరసాపురం: ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటారు. ఉదయం 9.30 గంటలకు వైఎన్ కళాశాల గ్రౌండ్‌లో నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10.30 గంటలకు పీచుపాలెం 10వ పట్టణ సచివాయంలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు కొప్పర్రులో రూ.5 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తారు.

ఈవీఎంలపై అవగాహన



వెంకటాపురంలో ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలని వీఆర్వో డి రామారావు కోరారు. పాలకొల్లు మండలం వెంకటాపురంలో ఈవీఎంలపై అవగాహన కల్పించారు. పలువురు ఓటర్లకు ఈవీఎంలపై ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని స్వయంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌వో సుధాకర్, బీఎల్‌వో ఎం లావణ్య, గ్రామ పెద్ద పెన్మెత్స వివేక్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు

పాలకొల్లు అర్బన్: యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి పోటీలు బుధవారం పట్టణంలోని శ్రీ ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో ప్రారంభిస్తున్నట్లు ఎంఈఓలు గుమ్మళ్ల వీరాస్వామి, ఆర్ఎస్‌వీఎస్ గంగాధరశర్మ తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు చేతుల మీదుగా ఈ పోటీలను ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు.

నేడు దైవ సేవకుల ఆధ్యాత్మిక సదస్సు

పాలకొల్లు అర్బన్: పట్టణంలో బ్రాడీపేట శివారు రామచంద్ర గార్డెన్స్ ఫంక్షన్ హాలులో బుధవారం సాయంత్రం 4.30గంటలకు పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో దైవ సేవకుల ఆధ్యాత్మిక సదస్సు నిర్వహిస్తున్నట్లు పట్టణ, రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఐ సెయింట్‌పాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సోదరి వైఎస్ నిర్మలరెడ్డి పాల్గొని క్రైస్తవ ఆధ్యాత్మిక అంశాలపై ఉపన్యసిస్తారని పేర్కొన్నారు. సదస్సుకు దైవ సేవకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు



పోడూరు: పండితవిల్లూరులో జగనన్నకాలనీలో మహిళలతో మాట్లాడుతున్న మాజీమంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు



పెనుగొండ: బాపూజీపురంలో నిలిచిపోయిన కమ్యూనిటీ భవనాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పోడూరు: జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పండితవిల్లూరు గ్రామంలోని జగనన్న కాలనీని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. దశలవారీగా అన్ని జగనన్న లే అవుట్‌లలోనూ సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, గ్రామసర్పంచ్ ఇళ్ల లక్ష్మీచంద్రిక, సొసైటీ చైర్మన్ గెద్దాడ ఏకలవ్య, ఎంపీడీఓ డి.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

మాట నిలుపుకునే ప్రభుత్వం



పెనుగొండ: తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుతో శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ తమ్మయ్య

పెనుగొండ: ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకొనే ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం సాయంత్రం పెనుగొండ బాపూజీపురంలో పర్యటించారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన కమ్యూనిటీ భవనాన్ని, ఇతర సమస్యలను పరిశీలించారు. దశాబ్ద కాలానికి పైగా అభివృద్ధికి నోచుకోకుండా బాపూజీ పురం ఉండిపోయిందన్నారు. రూ.18 లక్షలతో డ్రెయినేజీ నిర్మాణం మండల పరిషత్ నిధులతో నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), మండల కన్వీనర్లు పలివెల శ్రీను, సుంకర నాగబాబు, పార్టీ నాయకులు కే బాబూరావు, మంద రాజు, సామ్యేలు, ఆకేశెట్టి చంటి, చెవ్వేటి రాజు, రాపాక చిట్టిబాబు, గాజుల బులి పుల్లారావు, తిక్కిరెడ్డి పవన్, మద్దింశెట్టి భూషణం పాల్గొన్నారు.

శ్రీరంగనాథరాజును కలిసిన డాక్టర్ తమ్మయ్య

మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం తూర్పుపాలెంలో కలిసి వైఎస్సార్ సీపీ విజయానికి చేయాల్సిన కృషిపై చర్చించారు. కార్యక్రమంలో పెనుగొండ, పెనుమంట్ర ఎంపీపీలు పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), కేవీఎస్ నారాయణ రెడ్డి(వాసు), జెడ్పీటీసీ సభ్యుడుగుంటూరి పెద్దిరాజు, ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఆచంట మండల కన్వీనరు జక్కంశెట్టి చంటి, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాతో మహిళలకు అండగా సీఎం జగన్

వైఎస్సార్ ఆసరాతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మహిళలకు అండగా నిలిచారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. తూర్పుపాలెంలో మంగళవారం పరిసర గ్రామాలకు చెందిన మహిళలకు కలిశార. ఆచంట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లోని 43.050 మంది మహిళలకు నాలుగు విడతలుగా రూ.173 కోట్లు రుణమాఫీ చేశారని తెలిపారు. నాలుగో విడతగా మహిళల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేసారని తెలిపారు. నియోజకవర్గంలో వైఎస్సార్ ఆసరా వేడుకగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరు నుంచి తూర్పుపాలెంలో మహిళలకు 10 రోజుల పాటు వేడుకగా నిర్వహించి ఆసరా నగదు జమ చేస్తామని వివరించారు.

కుట్టు మెషీన్ శిక్షణతో మహిళలకు ఉపాధి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు

పోడూరు: కుట్టు మెషీన్ శిక్షణతో మహిళలకు చక్కని ఉపాధి ఉంటుందని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. స్థానిక లేస్‌పార్క్ భవనంలో మంగళవారం పీఎం విశ్వకర్మ పథకంలో భాగంగా మొదటి విడత కుట్టు మెషీన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకమైన పీఎం విశ్వకర్మ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుట్టు మెషీన్ నేర్చుకుని సొంతంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్నవారికి ప్రభుత్వం రుణసాయం కూడా అందిస్తుందన్నారు. పీఎం విశ్వకర్మ పథకంపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, గ్రామసర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయిబాబా, ఏఎంసీ డైరెక్టర్ గంటా గిరిబాబు, బీజేపీ పాలకొల్లు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ యర్రంశెట్టి పద్మారావు, మండల అధ్యక్షులు నాగరాజు బదరీనారాయణరాజు, డాక్టర్ మల్లేశ్వరరావు, ఐకేపీ ఏపీఎం ఎస్‌వీ ఆచార్యులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధితో పేదలకు ఆర్థిక భరోసా



తాడి సత్యవతికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



జిన్నూరుపాలెం గ్రామంలో రోడ్డుప్రమాదంలో గాయపడ్డ కుక్కల వంశీని పరామర్శిస్తున్న నియోజవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: ఆరోగ్యశ్రీ వర్తించని పేద రోగులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణం మావుళ్లమ్మకు పేటకు చెందిన తాడి సత్యవతికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును మంగళవారం పార్టీ కార్యాలయంలో సత్యవతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి కృష్ణాజీ, లక్ష్మిపాలెం సర్పంచ్ జి మహేష్, పార్టీ నాయకులు కెల్లా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి పరామర్శ

పోడూరు: జిన్నూరుపాలెం గ్రామానికి చెందిన యువకుడు కుక్కల వంశీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి మంగళవారం గ్రామానికి వెళ్లి వంశీని పరామర్శించారు. అతని ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గోపి వెంట ఎంపీటీసీ సభ్యురాలు కడలి పద్మావతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు సూర్పరాజు, కడలి సూర్యచంద్రరావు, కుక్కల సుబ్బారావు, తొండా శ్రీనివాస్ తదితరులున్నారు.

దళితులకు సీఎం జగన్ అండ

పెనుగొండ: దళితులకు అండగా నిలిచింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని, నియోజకవర్గంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు సముచిత స్థానం కల్పిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు అన్నారు. ఇలపర్రులో మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ ఇలపర్రు పాదయాత్రలో మాజీ మంత్రి, టీడీపీ నాయకుడు పితాని సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 15 ఏళ్ల అధికారంలో మాజీ మంత్రి పితాని దళితలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ఐదేళ్ల కాలంలో ఆచంట, పెనుగొండ ఏఎంసీలు దళితులకు కేటాయించి అండగా నిలిచారన్నారు. అంతేగాకుండా, పలు నామినేటెడ్ పోస్టులను కూడా దళితులకు కేటాయించారన్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లు మీరు, జన్మభూమి కమిటీలు పెట్టిన ఇబ్బందులు ప్రజలు మరచిపోలేదన్నారు. ఇలపర్రులో ఎటువంటి స్పందన కనిపించకపోవడంతో తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. దీంతో పాదయాత్రలో కొందరూ జై జగన్ అంటూ నినాదాలు చేయడంతో టీడీపీ నాయకులు అబాసు పాలయ్యారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇలపర్రులో ఇప్పటి వరకూ 124 రేషన్ కార్డులు అందిస్తే ఏమీ ఇవ్వలేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

సేవకులను సిద్ధం చేసే బాధ్యత దైవ సేవకులదే



నూతన కమిటీని అభినందిస్తున్న క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మేడిది జాన్సన్

పాలకొల్లు అర్బన్: రానున్న తరానికి దేవుని సువార్తను ప్రకటించే సేవకులను సిద్ధం చేసే బాధ్యత ప్రతీ దైవసేవకుడు తీసుకోవాలని క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మేడిది జాన్సన్ కోరారు. పాలకొల్లు మండలం పూలపల్లి అంబేడ్కర్ భవనంలో మంగళవారం పాలకొల్లు పట్టణ, రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాస్టర్ల గౌరవ వేతనం పొందడానికి గతంలో 21 నిబంధనలు ఉండేవవని, వాటిని ప్రభుత్వం సరళీకృతం చేసి కేవలం 7 నిబంధనలు మాత్రమే అమలు చేస్తుందన్నారు. అర్హులైనవారంతా దరఖాస్తు చేసుకుంటే మైనార్టీ కార్పొరేషన్ నుంచి గౌరవ వేతనం విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

పాలకొల్లు పట్టణ, మండల పాస్టర్ల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గోబేరు యేసు కృపా శ్యామ్‌సన్, ఉపాధ్యక్షులుగా జి.రాజారత్నం, కె.రాజు, ప్రధాన కార్యదర్శిగా బి.ఇశ్రాయేలు, సహాయ కార్యదర్శులుగా ఎస్.అనిల్, ఎం.పీటర్, కోశాధికారిగా ఎస్.కిషోర్, సహాయ కోశాధికారులుగా ఎం సూరిబాబు, బి.ఆంద్రేయలతో కార్యవర్గ సభ్యులను నియమించారు. జోసఫ్‌రాజు కొమానపల్లి, జె.ప్రేమ్ కుమార్, బి రత్నంరాజు పాల్గొన్నారు.

మండల యూత్ అధ్యక్షుల నియామకం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ మండల యువజన అధ్యక్షులను నియమించింది. ఈ మేరకు మంగళవారం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) వివరాలను విలేకరులకు తెలిపారు. పాలకొల్లు పట్టణ యూత్ అధ్యక్షుడుగా మానుకొండ శ్రీనుబాబు, పాలకొల్లు మండల యూత్ అధ్యక్షుడుగా శివదేవునిచిక్కాల ఉపసర్పంచ్ ఆకుల నాగమురళి, యలమంచిలి మండల యూత్ అధ్యక్షుడుగా కొంతేరు గ్రామానికి చెందిన లంక చిరంజీవి, పోడూరు మండల యూత్ అధ్యక్షుడుగా దిగమర్తి నాగరాజులను నియమించామన్నారు. వైఎస్సార్ సీపీ ఉభయ గోదావరి జిల్లాల ఇన్‌చార్జ్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సూచనల మేరకు వీరిని నియమించినట్లు గుడాల గోపి తెలిపారు.



మానుకొండ శ్రీనుబాబు



ఆకుల నాగమురళి



లంక చిరంజీవి



దిగమర్తి నాగరాజు

ఘనంగా నేతాజీ జయంతి

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం రాయపూడి భవానీ ప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. సహోపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో పరిశీలన

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం ఆర్టీసీ డిపోను మంగళవారం విజయవాడ జోన్ జోనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్ పరిశీలించారు. డిపోలో అన్ని విభాగాలు ఆయన చూసి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయనకు భీమవరం డిపో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వినతి పత్రం అందజేశారు. అలాగే యూనియన్ నాయకులు ఉద్యోగుల సమస్యల గురించి లాంగ్ డిస్టెన్స్, కొత్త సర్వీసులు పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తెలియజేసిన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన డిసెంబర్ నెలలో అత్యధిక కేఎంపీఎల్, అత్యధిక ఆదాయం ఆదాయం తెచ్చిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి.ఎస్, సత్యనారాయణ మూర్తి, కృత్తివెన్ను ఎంపీపీ కూనసాని తాతాజీ, కూనసాని వాసు, పెదశింగు చిన్నా, సురేష్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో పేర్లు సరిచూసుకోవాలి

యలమంచిలి: మండలంలోని 57 పోలింగ్ కేంద్రాలలో కొత్త ఓటర్ల జాబితా ప్రచురించామని తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎల్వోల వద్ద ఓటర్ల జాబితా ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేవో సరిచూసుకోవాలని ఆయన కోరారు. ఓటర్ల జాబితాలో తప్పొప్పులు ఉంటే ఈ నెల 26లోపు సరి చేయించుకోవాలని ఆయన కోరారు.

ఉత్సాహంగా జగనన్న ఆరోగ్య సురక్ష



పాలకొల్లు అర్బన్: అరట్లకట్టలో జగనన్న ఆరోగ్య సురక్షా ప్రత్యేక వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న మెడికల్ ఆఫీసర్ అడ్డాల ప్రతాప్‌కుమార్

పాలకొల్లు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్షా ప్రత్యేక వైద్య శిబిరంలో వైద్యులు అందిస్తున్న సేవలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రుద్రరాజు శ్రీనివాసరాజు (వాసురాజు) కోరారు. పాలకొల్లు మండలం అరట్లకట్ట సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీపీ, సుగర్, ఇతర వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయించుకుని మందులు సక్రమంగా వాడాలని, ఆరోగ్యశ్రీకి సంబంధించి వివరాలు తెలుసుకుని వాటికి సంబంధించిన వైద్య సేవలను కూడా వినియోగించుకోవాలని సర్పంచ్ వాసురాజు కోరారు. శిబిరంలో మెడికల్ ఆఫీసర్లు అడ్డాల ప్రతాప్‌కుమార్, సంతోష్‌కుమార్, సుష్మ రోగులకు వైద్య సేవలు అందించారు. 402 మంది శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. అలాగే 20 మంది రోగులు కంటి పరీక్షలు చేయించుకున్నారు.

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో శిబిరం సందర్శన

ఉప వైద్యాధికారి డా.వరప్రసాద్ మంగళవారం ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. శిబిరానికి వచ్చే వయోవృద్ధులకు ఆరోగ్య సిబ్బంది ఆసరా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చింతపల్లి సాయిబాబు, వాలమర్రు సొసైటీ అధ్యక్షుడు వేంద్ర సింహాచలం, వార్డు సభ్యుడు బొక్కా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, ఏనుగుపల్లి చంద్రశేఖర్, మడికి విక్రమ్, అంబటి శేషగిరి, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్ఎన్ ఎలిజబెత్, డి కమల, హెచ్ఈ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలి

మొగల్తూరు: గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వి.బాబ్జి రాజు సూచించారు. మంగళవారం మండలంలోని కాళీపట్నం తూర్పు గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో డాక్టర్లు సీహెచ్ సుధాకర్, ఫణేంద్ర, రాజేష్, సీహెచ్ వాసు తదితరులు రోగులను పరీక్షించారు. సుమారు 310 మంది రోగులు పరీక్షలు చేయించుకోగా 75 మంది రోగులకు కళ్లజోళ్లు, 15 మంది రోగులకు శస్త్రచికత్సలు అవసరమని గుర్తించినట్లు డాక్టర్ సుధాకర్ తెలిపారు.